క్లుప్తంగా

మహిళ ఆచూకీ లభ్యం



వెంకటాపురం(ఎం): మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన గడల చిన్నక్క అచూకీ కాటారంలో లభ్యం కావడంతో ఆమెను తీసుకువచ్చి శుక్రవారం కుటుంబసభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తాజుద్దీన్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 20న చిన్నక్క మహాముత్తారంలోని అన్న వాళ్ల ఇంటికి వెళ్తున్న క్రమంలో కాటారంలో లోబీపీతో కళ్లు తిరిగి పడిపోయినట్లు ఎస్సై పేర్కొన్నారు. దీంతో స్థానికులు ఆస్పత్రికి తరలించి వైద్యసేవలు అందించినట్లు తెలిపారు. చికిత్స అనంతరం కాటారంలోనే తమ బంధువుల ఇంటివద్ద చిన్నక్క ఉండగా, సమాచారం తెలుసుకొని కాటారం వెళ్లి చిన్నక్కను తీసుకవచ్చి కుటుంబసభ్యులకు అప్పగించినట్లు ఎస్సై వెల్లడించారు.

విద్యార్థులకు అభినందన



మంగపేట: ఇన్నోవేషన్ ఛాలెంజ్ 2023-24 టాప్ 70 ఐడియా కాంపిటీషన్స్‌లో ప్రభను చాటి 4వ స్థానాన్ని కైవసం చేసుకున్న విద్యార్థులు తలారి త్రినిధి, సిద్ధంశెట్టి సాయి చరణ్, మహమ్మద్ అబ్దుల్ రెహమాన్, జగ్గాని కృతిక్‌లను ఆర్ఎస్‌సీ పాఠశాల యజమాన్యం శుక్రవారం అభినందించారు. మండలంలోని కమలాపురం రోసామిస్టికా కాన్వెంట్ హైస్కూల్‌కు చెందిన నలుగురు విద్యార్థులు ప్రదర్శించిన స్మార్ట్ డిస్క్ ఫర్ ఫ్రీ ప్రై మరీ స్టూడెంట్స్ ఐడియాలో నాలుగవ స్థానాన్ని కైవసం చేసుకున్నారని తెలిపారు. జూలై 05న జరుగనున్న పలు రాష్ట్రాలు, రెండు దేశాల నుంచి 50 టీములు పోటీలో పాల్గొనేందుకు అర్హత సాధించినట్లు తెలిపారు. విద్యార్థులకు గైడ్‌గా వ్యవహరించిన దామోదర్‌ను ప్రిన్సిపాల్ ఫ్రాన్సీనా, మేనేజర్ డియోదితా అభినందనలు తెలిపారు.

జూలై 4న జెడ్పీ సమావేశం

భూపాలపల్లి రూరల్: జూలై 4న ఉదయం 10గంటలకు జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ హౌజ్‌లో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు జెడ్పీసీఈఓ విజయలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని సూచించారు.

కార్మికుల ఆరోగ్యమే గ్రామానికి రక్ష

ఏటూరునాగారం: గ్రామంలోని కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే గ్రామానికి రక్ష అని స్థానిక సర్పంచ్ ఈసం రామ్మూర్తి అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో సీఎస్‌సీ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో కార్మికుల కోసం శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ ఈసం రామ్మూర్తి ప్రారంభించి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రిజిస్టర్ చేసుకున్న కార్మికులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులను అందజేసినట్లు తెలిపారు. కార్మికులకు 50 రకాల వైద్య పరీక్షలు చేసినట్లు దీంతో వారిలో ఉన్న వ్యాధులు బయటపడి వారి ఆరోగ్యాన్ని కాపాడుకునే అవకాశం ఉందన్నారు. కార్మికశాఖ జిల్లా కోఆర్డినేటర్ సందీప్, సీసీ రమేష్, క్యాంప్ కోఆర్డినేటర్, పంచాయతీ కార్యదర్శి అశోక్, జూనియర్‌అసిస్టెంట్ రవీందర్, వెంకన్న, లక్ష్మీనారాయణ, వార్డు సభ్యులు రంజిత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రోడ్లు ఇలా.. ప్రయాణం ఎలా?

- వర్షాలకు ధ్వంసమైన రహదారులు
- ఇబ్బంది పడుతున్న ప్రజలు

మహాముత్తారం: గతంలో కురిసిన వర్షాలకు మండలంలో చాలా చోట్ల రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ప్రయాణికులు బయటకు వెళ్లాలంటే బయపడాల్సిన పరిస్థితి నెలకొంది. ఎక్కడ ఏ గుంత ఉందో తెలియని దుస్థితి. రోడ్లు పూర్తిగా ధ్వంసం అవడమే కాకుండా తెప్పలు తెప్పలుగా లేచిపోవడం ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. వాహనదారులు, ప్రయాణికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం సాగిస్తున్నారు. ఆరు నెలల క్రితం కురిసిన అకాల వర్షానికి మండలంలోని నల్లగుంటమీనాజీపేట, ఆజాంనగర్ వెళ్లే ప్రధాన రహదారితోపాటు నందిగామ, నర్సింగాపూర్ నుంచి బోర్లగూడెం వెళ్లే ప్రధాన రహదారి సుమారు 10కిలోమీటర్ల మేరా భారీగా కోతకు గురికావడమేకాకుండా రోడ్డు పూర్తిగా ధ్వంసమయ్యాయి. అయినప్పటికీ అధికారులు ఎలాంటి మరమ్మతులు చేపట్టలేదు. దీంతో వాహనదారులు, మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి కోతకు గురైన రోడ్లతోపాటు ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేపట్టి మండల ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలకు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీరాజ్ ఏఈని వివరణ కోరగా నిధుల మంజూరు కోసం జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.



మీనాజీపేట వద్ద కోతకు గురైన రోడ్డు



ధ్వంసమైన నర్సింగాపూర్ రోడ్డు

మరమ్మతు చేపట్టాలి



గతంలో కురిసిన వర్షాలకు మండలంలోని నర్సింగాపూర్, మీనాజీపేట, బోర్లగూడెం వెళ్లే ప్రధాన రహదారులు పూర్తిగా దెబ్బతిని రవాణ సౌకర్యం ఇబ్బందిగా మారింది. రాత్రి సమయంలో ద్విచక్రవాహనంపై వెళ్లాలంటే ఇబ్బందిగా మారింది. ఏ గుంత ఎక్కడ ఉందో తెలియక ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణం చేయాల్సి వస్తుంది. అధికారులు స్పందించి రోడ్డుకు పూర్తి మరమ్మతులు చేపట్టాలి.

– సంది సుధాకర్, నర్సింగాపూర్

ఎన్‌సీసీతో ఉజ్వల భవిష్యత్



సర్టిఫికెట్లు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు

మొగుళ్లపల్లి: ఎన్‌సీసీతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ప్రధానోపాధ్యాయుడు వైద్య నరసింహాస్వామి, ఎన్‌సీసీ అధికారి గుండెల్లి రాజయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని మొట్లపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఏఎన్వో రాజయ్య ఆధ్వర్యంలో రెండు సంవత్సరాలు ఎన్‌సీసీ శిక్షణ పూర్తి చేసుకుని డ్రిల్, రాత పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు 'ఎన్‌సీసీ ఏ' సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు నరసింహాస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎన్‌సీసీతో విద్యా, ఉద్యోగాలలో ఒక శాతం రిజర్వేషన్ ఉంటుందని విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఈ రెండు సంవత్సరాల కాలంలో డ్రిల్, ఆయుధాల వినియోగం, మ్యాప్లోడింగ్, అంశాలతోపాటు శారీరక, మానసిక వికాసం, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, జీవన నైపుణ్యాలు పెంపొందించమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంపత్కుమార్, వీరయ్య, ఉమారాణి, రవీందర్, శ్రీధరస్వామి, మధుసూదన్ పాల్గొన్నారు.

చెట్ల పొదల తొలగింపు

మల్హర్: మానేరుపై ఉన్న అడవి సోమన్‌పల్లి వంతెనకు ఇరువైపుల ఏపుగా పెరిగిన చెట్ల పొదలను కొయ్యూరు ఏఎస్సై కుమారస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం తెలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం కొయ్యూరు, పెద్దపల్లి జిల్లా మంథని మండలం అడవి సోమన్‌పల్లి బ్రిడ్జి మీదుగా మంథని-కాటారం వైపు నిత్యం వాహన రవాణా సాగతుందన్నారు. వంతెనకు ఇరువైపులా చెట్ల పొదలు పెరగడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనబడటం లేదన్నారు. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతోనే కటింగ్ మిషన్ సాయంతో వాటిని తొలిగించినట్లు పేర్కొన్నారు.



చెట్ల పొదలను తొలగిస్తున్న ఏఎస్సై

మరుగుదొడ్లు నిర్మించుకోవాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ ప్రకాశ్‌రెడ్డి

పలిమెల: ప్రతి ఇంటిలో మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఎంపీడీఓ ప్రకాశ్‌రెడ్డి అన్నారు. బహిర్గత మలమూత్ర విసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడంలో భాగంగా శుక్రవారం మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఆధ్వర్యంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ.. మండలంలోని ప్రతి గ్రామంలో మరుగుదొడ్డిని నిర్మించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. మరుగుదొడ్లు మహిళల ఆత్మగౌరవాన్ని పెంచుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సునీత, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



ఉత్తర్వులు అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శి

కాటారం: కాటారం గ్రామపంచాయతీ ఇన్‌చార్జ్ సర్పంచ్‌గా నాయిని శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి షగీర్‌ఖాన్ కలెక్టర్ ఉత్తర్వుల కాపీని శ్రీనివాస్‌కు అందజేశారు. ఇన్‌చార్జ్ సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్‌ను వార్డు సభ్యులతో పాటు పలువురు శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తోట జనార్ధన్, వార్డు సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

మొబైల్ ఫోన్ అప్పగింత



మొబైల్ ఫోన్ అందజేస్తున్న ఎస్సై శాఖాన్

చిట్యాల: మండలంలోని జడలపేట గ్రామ శివారు గాంధీనగర్‌కు చెందిన మోడి కిషన్ రియల్‌మీ మొబైల్ ఫోన్‌ను గురువారం సాయంత్రం తన జేబులో నుంచి జారి పోయి ఎక్కడో పోగొట్టుకున్నాడు. దీంతో అతడు శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీస్ సిబ్బంది వెంటనే అప్రమత్తమై సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్‌ను 24 గంటల లోపు గుర్తించి అతడికి అప్పగించారు. ఈ సందర్భంగా బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపాడు. కాగా మొబైల్ ఫోన్‌ను గుర్తించడంలో సహాయ పడిన సీసీటీఎన్ఎస్ సిబ్బంది మమతను ఎస్సై ఎండీ.శాఖాన్ ఈ సందర్భంగా అభినందించారు.

దివ్యాంగులకు బస్‌పాస్‌ల పంపిణీ



బస్‌పాస్‌లు అందజేస్తున్న అప్పారావు, శంకర్

మంగపేట: మండల కేంద్రంలోని జ్యోతి మండల సమాఖ్య కార్యాలయంలో ఐకేపీ ఏపీఎం అప్పారావు సమక్షంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన దివ్యాంగులకు శుక్రవారం బస్ పాస్‌లను పంపిణీ చేశారు. టీఎస్ ఆర్‌టీసీ వరంగల్-2 డిపో మేనేజర్ సురేష్, అసిస్టెంట్ మేనేజర్ జ్యోస్న ఆదేశాల మేరకు 85 మంది దివ్యాంగులకు ఆర్‌టీసీ విలేజ్ ఆఫీసర్ శంకర్ ఏపీఎం అప్పారావుతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బస్‌పాస్‌లు పొందిన దివ్యాంగులు బస్ చార్జీలో 50 శాతం రాయితీపై ప్రయాణించ వచ్చన్నారు. ఆర్టీసీ ఎండీ నూతనంగా ప్రవేశపెట్టిన టీ9 పథకం గురించి వివరించారు. కార్యక్రమంలో ఐకేపీ సిబ్బంది బుజంగరావు, రాజసమ్మక్క, శారద తదితరులు పాల్గొన్నారు.

భార్యాభర్తలకు ఒకదగ్గరే పోస్టింగ్ ఇవ్వాలి



పీఓ అంకితేకు వినతిపత్రం ఇస్తున్న హెడ్మాస్టర్లు

ఏటూరునాగారం: 317 జీఓ ప్రకారం బదిలీ అయిన హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులను స్పౌజ్ కింద భార్యాభర్తలకు ఒకే దగ్గర పోస్టింగ్ ఇవ్వాలని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లింగాల శ్రీరాములు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ పీఓ అంకితేకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని హెచ్ఎంలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ.. మ్యూచవల్ గ్రౌండ్‌లో డిప్యూటేషన్స్ ఇవ్వాలని, ప్రధానోపాధ్యాయులకు పరిపాలన నైపుణ్యతలను పెంపొందించుటకు వృత్యంతర శిక్షణను రెండు రోజులపాటు శిక్షణ ఇవ్వాలని కోరారు. స్కూల్ అసిస్టెంట్ల ఉపాధ్యాయులకు గణితం, సామాన్యశాస్త్రం, భౌతికశాస్త్రంలో శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఈరులాల్, సారంగపాణి, రాష్ట్ర మహిళా కార్యదర్శి రేవతి, జిల్లా అధ్యక్షుడు కల్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సికిల్ సెల్‌వ్యాధిపై అవగాహన

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం సికిల్ సెల్ వ్యాధిపై వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అంగన్ వాడీ టీచర్లకు, ఉపాధాయులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో పిల్లాలు సికిల్ సెల్ బారినపడే అవకాశం ఎక్కువగా ఉందని అన్నారు. సికిల్ సెల్ స్క్రినింగ్ పరీక్షలు అంగన్‌వాడీ కేంద్రలు, ప్రభుత్వ పాఠశాలల్లో చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అద్దూరి బాబు, తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న వైద్యాధికారి భవ్యశ్రీ

శ్యాంప్రసాద్ ముఖర్జీకి నివాళి



కాటారం: నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



ములుగు రూరల్‌లో..

కాటారం: భారతీయ జనసంఘం వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటాలనికి మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ శ్రేణులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. దేశ సమైఖ్యత కోసం ప్రాణాలర్పించిన మహానేత శ్యాంప్రసాద్‌ముఖర్జీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి గంట అంకయ్య, పూసాల రాజేంద్రప్రసాద్, మంత్రి సునీల్, దోమల సమ్మయ్య, బొంతల రవి తదితరులు పాల్గొన్నారు.

ములుగు రూరల్: డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి శుక్రవారం జిల్లాకేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఇమ్మడి రాకేష్‌యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూని వ్యతిరేకించి ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు వద్దని పోరాడిన మహోన్నత వ్యక్తి అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు పోరిక ఉత్తమ్‌కుమార్, భూక్య జవహర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేశ్, కార్యదర్శి శ్రీలమంతుల రవింద్రాచారి, అధికార ప్రతినిధి దొంతిరెడ్డి వాసుదేవారెడ్డి, దొంతిరెడ్డి రవిరెడ్డి, రాకేష్‌రెడ్డి, కొత్త సురేందర్, కోయిల కవిరాజ్, రమేష్, తిరుపతి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్సై తిరుపతిరావు

వెంకటాపురం(కె): మండల పరిధిలోని కొండాపురం గ్రామ సమీపంలో ప్రధాన రహదారిపై ఎస్సై తిరుపతిరావు ఆధ్వర్యంలో శుక్రవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పడితే వారి వద్ద నుంచి పూర్తి స్థాయి సమాచాన్ని సేకరించి వదిలేశారు. ఈ తనిఖీల్లో సివిల్ పోలీసులు, సీఆర్పీఎఫ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

అభివృద్ధి చూసి ఓర్వలేకనే ఆరోపణలు

మహాముత్తారం: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీ ఓర్వలేక పలు ఆరోపణలు చేస్తుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్వచర్ల రాజు అన్నారు. మండలంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఉనికి కోసమే కాంగ్రెస్ నాయకులు ఆరాట పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీపతి సురేష్, యామన్‌పల్లి సర్పంచ్ రత్నం బక్కయ్య, మహిళ అధ్యక్షురాలు రమ, రామచంద్రం ఉన్నారు.



మాట్లాడుతున్న రాజు

బాధిత కుటుంబాలకు పరామర్శ

మంగపేట: మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీరా ప్రహ్లాద్ శుక్రవారం పరామర్శించారు. మండల కేంద్రంలోని టీచర్స్ కాలనీకి చెందిన అక్కినపెల్లి వెంకటేశ్వర్లు కుమారుడు శ్రీరామ్ ఇటీవల మృతి చెందిగా బాధిత కుటుంబాన్ని, అలాగే వడ్లకొండ నాగులు ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. పాదుమూరులో ఇటీవల నూతి సమ్మయ్య మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం, నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. అనంతరం కమలాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాణాప్రతాప్ రెడ్డికి ఇటీవల కంటి ఆపరేషన్ కావడంతో ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, రైతుంధు జిల్లా కమిటీ సభ్యులు పచ్చా శేషగిరిరావు, సామా మోహన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ వైకుంతం, మాజీ ఎంపీటీసీ సభ్యుడు రామకృష్ణ, నాయకులు మల్లికంటి శంకర్, పూజారి శ్రీనివాస్, మాజీ మండల మహిళా అధ్యక్షురాలు రాని, బుట్టో, పాష ఉన్నారు.



పాదుమూరులో పరామర్శిస్తున్న ప్రహ్లాద్

అనుమానితులకు ఆశ్రయం ఇవ్వొద్దు



పలిమెల: గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై శివకుమార్



వాజేడు: గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై అశోక్

పలిమెల: అనుమానితులకు ఆశ్రయం ఇవ్వొద్దని ఎస్సై-2 శివకుమార్ అన్నారు. కమ్యూనిటీ కాంటాక్ట్‌లో భాగంగా మండలంలోని సర్వాయిపేటలో శుక్రవారం పోలీసులు కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై గ్రామస్తులతో మాట్లాడుతూ.. గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే పోలీసులు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న పోలీసులకు సమాచారం ఇస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్సై అజార్, స్పెషల్ పార్టీ, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

వాజేడు: అనుమానితులకు ఆశ్రయం ఇవ్వొద్దని ఎస్సై రేక అశోక్ అన్నారు. కమ్యూనిటీ కాంటాక్ట్‌లో భాగంగా మండలంలోని మండల పరిధిలోని ముత్తరం కాలనీ గ్రామంలో శుక్రవారం పోలీసులు కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై గ్రామస్తులతో మాట్లాడుతూ.. గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న పోలీసులకు సమాచారం ఇస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. చదువుకునే వయస్సు ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కన్నాయిగూడెం: గ్రామాల్లో నూతన వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వొద్దని ఎస్సై సురేష్ అన్నారు. మండలంలోని బంగారుపల్లి గొత్తికోయగూడెం గ్రామాలను ఎస్సై సురేష్ సిబ్బందితో కలిసి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ.. గ్రామంలోకి మావోయిస్టులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం గ్రామంలో ఉన్న విద్యార్థులకు పెన్నులు, నోటు బుక్స్ పంపిణీ చేశారు. ప్రతీ విద్యార్థి చదువుకొని ప్రయోజకులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భట్టి విక్రమార్కను కలిసిన నాయకులు



భట్టిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

వెంకటాపురం(కె): సీఎల్పీ నాయకుడు భట్టి విక్రమార్కను సూర్యాపేట జిల్లా నకిరికల్ మండలం ఉప్పలపహడ్ గ్రామంలో కాంగ్రెస్ మండల నాయకులు కలిశారు. పాదయాత్ర 100 రోజులకు చేరుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో పీఏసీఎస్ అధ్యక్షుడు చిడెం మోహన్‌రావు, వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్, ఎంపీటీసీ గార్లపాటి రవి, పీఏసీఎస్ డైరెక్టర్ పల్నాటి ప్రకాశ్‌రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిడెం సాంబశివరావు, కొండగొర్ల విజయ్ కుమార్ పాల్గొన్నారు.